క్లుప్తంగా

సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసుకోండి

జనగామ: పట్టణంలోని గృహ, వాణిజ్య సముదాయల యజమానులు తమ సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రజిత మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాబోయే వర్షాకాలం నేపథ్యంలో రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గృహ వినియోగదారులు 3 ఏళ్లు, వాణిజ్య సముదాయాల్లో ఏడాదికి ఒక్క సారి క్లీన్ చేసుకోవాలన్నారు. వ్యర్థాలను చంపక్‌హిల్స్‌లోని డంపింగ్ యార్డు వద్ద ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్‌టీపీ ప్లాంటుకు తరలించాలన్నారు. సెప్టిక్ ట్యాంకులను క్లీన్ చేసుకోవడంలో నిర్లక్ష్యం చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. క్లీన్ చేయించుకునే వారు తిరుపతి-99492 08294, శివ-96667 61711, తేజ-96667 66937, గోపి-79954 37033, శ్రీను-90000 83173, 80085 88911 నంబర్లను సంప్రదించాలన్నారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజల అంధత్వ నివారణకు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను అందరూ వినియోగించుకోవాలని దబ్బగుంటపల్లి సర్పంచ్ ముక్కెర కర్ణాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి ఈ శిబిరాలలో ఉచిత పరీక్షలతో పాటు అవసరమున్న వారికి కంటి అద్దాలను, మందులను కూడా అందిస్తారని తెలిపారు. డాక్టర్ రమ్య, ఆప్తాల్మిస్ట్ ప్రవీణ్, సిబ్బంది హబీబ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

జనగామ రూరల్: పట్టణంలోని వికాస్‌నగర్‌లో మంగళవారం కాలనీవాసులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కాలనీలో ప్రతి పండుగను అందరం కలిసి చేసుకుంటామని వారు తెలిపారు. కాలనీ అధ్యక్షుడు ఖాజా పాషా, శ్రీకాంత్, రామకృష్ణ, వెంకన్న, రఘు, పూల్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం వితరణ



జనగామ రూరల్: పేద కుటుంబాలకు కస్తూర్బా గాంధీ మెమోరియల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సహకారంతో బచ్పన్ బచావో ఆందోళన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ అందె వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమాధికారి జయంతి నిత్యావసర సరుకులు అందజేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని రాజరాజేశ్వర వృద్ధాశ్రమం, సీతారాంపురంలోని ప్రేమసదనానికి మూడు క్వింటాళ్ల బియ్యం, నిత్యవసరాలు వితరణ చేశారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఉప్పలయ్య, బాలల పరిరక్షణ ఆధికారి రవికాంత్, ఫీల్డ్ ఆఫీసర్ రాజు, ప్రణయ్ పాల్గొన్నారు.


మాదాపురంలో చోరీ

దేవరుప్పుల: మండలంలోని మాధాపురంలో పట్టపగలు దొంగలు పడి ఓ ఇంట్లో బంగారం, నగదు అపహరించిన సంఘటన మంగళవారం చోటుచేసుకున్నట్టు ఎస్సై మునావత్ రమేష్‌నాయక్ తెలిపారు. గ్రామంలోని సుంకరబోయిన సోమయ్య కుటుంబం రోజువారి కూలీపనులకు వెళ్లగా మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి మూడు తులాల బంగారు ఆభరణాలతోపాటు నగదు దోచుకెళ్లారు. ఈ విషయమై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

మతిస్థిమితం లేని వృద్ధుడి మృతి

నర్మెట: మతి స్థిమితం లేని వృద్ధుడు మృతిచెందిన సంఘటన మండలంలోని వెల్దండ శివారు రిజర్వాయర్‌వద్ద మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాలకు చెందిన పడమటికొమ్ము ఐలయ్య (70) గత కొంతకాలంగా మతిస్థిమితం లేక తిరుగుతున్నాడు. ఈ క్రమంలో వెల్దండ శివారు రిజర్వాయర్ ముళ్లపొదల్లో మృతిచెందాడు. మొదట గుర్తుతెలియని మృతదేహంగా భావించిన పోలీసులకు వివరాలు తెలియడంతో తుమ్మల్లోకి వచ్చి మృతిచెందినట్లుగా ప్రాథమికంగా నిర్ధారించి కేసునమోదు చేశారు.

గుర్తుతెలియని వ్యక్తి..



బచ్చన్నపేట: మండల కేంద్రంలోని సీహెచ్‌సీ ప్రభుత్వ ఆస్పత్రి వెనుకాల మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం కనిపించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వ ఆస్పత్రి వెనకాల ఓ వ్యక్తి మృతదేహం ఉన్నట్లు స్థానికులు సమాచారం అందించారు. అక్కడికి వెళ్లి పరిశీలించగా సుమారు 35 సంవత్సరాల వయస్సుగల మతిస్థిమితం లేని యాచకుడిగా గుర్తించినట్లు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతిబా పూలే

జనగామ: సీఐటీయూ ఆధ్వర్యంలో..



జనగామ: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



బచ్చన్నపేట: నివాళులర్పిస్తున్న నాయకులు



జనగామ: బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో..



మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు, సమ సమాజ స్థాపనలో భావితరాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన దార్శనికుడు పూలే అని గుర్తుచేసుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



స్టేషన్‌ఘన్‌పూర్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య



జనగామ: ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో..



జనగామ: బీజేపీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో..



జనగామ: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



నర్మెటలో.



జనగామ: ఏబీవీ డిగ్రీ కళాశాలలో..



చిల్పూరు: బీజేపీ ఆధ్వర్యంలో..



జనగామ: సీపీఎం ఆధ్వర్యంలో..



రఘునాథపల్లిలో..



పాలకుర్తి: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



తరిగొప్పుల: నివాళులర్పిస్తున్న తహసీల్దార్



దేవరుప్పులలో.. ఎంపీపీ సావిత్రి

విజయవంతం చేయాలి

తరిగొప్పుల: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన హనుమకొండలో తలపెట్టిన నిరుద్యోగుల మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు, గ్రాడ్యుయేట్స్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. పబ్బోజు రాంబ్రహ్మాచారి. ఎర్రవెల్లి ప్రతాప్, కొన్నె రాజు, ముడావత్ రాజునాయక్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

చిల్పూరు: మల్కాపూర్ గ్రామానికి చెందిన నల్లతీగల వెంకట్రాజం అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని పల్లా యువసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కేశిరెడ్డి రాకేష్‌రెడ్డి.. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాడు. వెంటనే ఆయన స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వైద్య ఖర్చులకు రూ. 2 లక్షల ఎల్ఓసీని బాధితుడి భార్యకు అందించారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

పాలకుర్తి: ప్రొవిజన్ పిరియడ్ నాలుగు సంవత్సరాలు ముగిసిన సందర్భంగా తమను రెగ్యులరైజ్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కోరారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో మంత్రి దయాకర్‌రావును కలిసి వినతి పత్రం అందజేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు యుగేందర్, ప్రధాన కార్యదర్శి మహేష్, కోషాధికారి వెంకటేష్, రమ్య శిరిషతోపాటు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయసాధనకు పాటుపడాలి



విరాళం అందజేస్తున్న బబ్బూరి శ్రీకాంత్ గౌడ్

దేవరుప్పుల: భారత రాజ్యాంగకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సామాజిక నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని ధర్మాపురంలో ఏర్పాటు చేయబోయే అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆయన రూ.లక్ష విరాళం ఇచ్చి తన దాతృత్వం చాటుకున్నారు. ఈ విషయమై ధర్మాపురం గ్రామస్తులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గ్రామ రైతు కోఆర్డినేటర్ ఆకవరం పెద్దారెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్ పీఏసీఎస్ డైరెక్టర్ ఇరుకుల సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు మాజీ ఎంపీటీసీ జోగు భిక్షపతి , ఉపసర్పంచ్ వెంకటేష్, బబ్బూరి రవి, నాయకపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలి



బ్యాగులతో టెన్త్ విద్యార్థులు

దేవరుప్పుల : తల్లిదండ్రుల కలల సాకారం కోసం పదో తరగతి విద్యార్థులు ఉజ్వళ భవిష్యత్ కోసం ఇంటర్‌మీడియట్‌లో పునాదులు వేసుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిషు మీడియం హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు జూనియర్లు కాలేజ్ బ్యాగులు అందజేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఆదర్శంగా నిలిచేలా ఉన్నత విద్యలో రాణించాలని ఉపాధ్యాయ బృందం సూచించారు. ఖాజా, రమాదేవి, భాస్కర్, మదన్ మోహన్, జీమ్మీ, అనిత, మాధవి, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

తరిగొప్పుల: మొక్కలు ఎదుగుతున్న సమయంలో రసాయన ఎరువులు, మందులు పిచికారీ చేయకుండా దోమలు, లద్దెపురుగులు, రెప్పల పురుగులను నివారించేందుకు ఎల్లో ప్లేట్స్, పిరమిన్ ట్రాప్స్ ఉపయోగించాలని, సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని బాలశౌరి సూచించారు. లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మానోస్ యూనిదాస్ సహకారంతో సంస్థ డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి ఆదేశానుసారం మంగళవారం మండలపరిధిలోని గిరిజన తండాల్లో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. మండల ఫీల్డ్ ఆఫీసర్ కోడం సత్యనారాయణ, ఫీల్డ్ స్టాఫ్ కనకం రవీందర్, భూక్య బిచ్చ, ముడావత్ తిరుమల, పిల్లి రమేష్ పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న బాలశౌరి

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



పాలకుర్తి టౌన్: రాష్ట్రంలో బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ శ్రీమన్ అన్నారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు సోమేశ్వర్ ఆధ్వర్యంలో పల్లె పెల్లెకు ఓబీసీ-ఇంటింటికీ బీజేపీ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో ఓబీసీ కుటుంబాలకు సీఎం కేసీఆర్ చేసింది శూన్యమన్నారు. ఓబీసీల అభివృద్ధి కేవలం ప్రధాని నరేంద్ర మోదీతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ బీజేపీని ఆదరించాలని కోరారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి నిరంజన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సంపత్, యువ మోర్చా అధ్యక్షుడు పూజారి మహేష్, నాయకులు కుమార్, సంతోష్, గణేష్ పాల్గొన్నారు.

భూ సమస్యను రాజకీయం చేయొద్దు



జనగామ రూరల్: సోలిపురం భూ సమస్యను రాజకీయం చేయొద్దని గోపా జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు అన్నారు. మంగళవారం పట్టణంలో గోపా అధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కొనుగోలు, అమ్మకం దారులు ఇరువురు మాట్లాడుకొని సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. బైరగోని యాదగిరి, సుదర్శన్, శ్రీనివాస్, సంజీవులు, భాస్కర్, వంగ రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను దగా చేసిన సీఎం కేసీఆర్



టీ- సేవ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు



పాలకుర్తిలో..

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిస్తూ నిరుద్యోగ యువతను దగా చేశారని, విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సంగాల ఇర్మియా అన్నారు. నిరుద్యోగులు, విద్యార్థుల కోసం వైఎస్సార్‌టీపీ అఖిల పక్ష పార్టీలతో కలిసి చేపడుతున్న టీ-సేవ్ పోరాటానికి సంబంధించిన పోస్టర్లను మంగళవారం డివిజన్ కేంద్రంలో వైఎస్ఆర్‌టీపీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. పార్టీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఊరడి శ్రీనివాస్, నాయకులు దార మోహన్, గోవిందు దేవయ్య, రాజు, వెంకటయ్య, విజయ్, సాంబరాజు పాల్గొన్నారు.

లోగో ఆవిష్కరణ

పాలకుర్తి: మండల కేంద్రంలో వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో టీ- సేవ్ లోగో పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ టీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీహరి మాట్లాడతూ పార్టీ అధినేత్రి షర్మిల ఆదేశాల మేరకు టీ- సేవ్ లోగోను ఆవిష్కరించినట్లు తెలిపారు. నిరుద్యోగు యువత కోసం ప్రతి ఒక్కరూ పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మండల యూత్ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, ఉప్పలయ్య, మల్లేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బెంచీల బహూకరణ

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ అతికం అమరేందర్ రూ.1 లక్ష 50 వేల విలువ గల 30 బెంచీలు, వెయ్యి లీటర్ల వాటర్ ట్యాంక్, వాష్‌రూం డోర్స్ పంపించి ఔదార్యం చాటారు. మంగళవారం జనగామ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు ముఖ్య అతిథిగా పాల్గొని వాటిని పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రేణుక, సర్పంచ్ ముప్పిడి శ్రీదర్, ఎస్ఎంసీ చైర్మన్ హసినాబేగం, శాగ కైలాసం, దూడల యాదగిరి, నహీం, మీసాల శేఖర్, గుగ్గిళ్ల రవికుమార్‌ల పాల్గొన్నారు.



వైద్యశిబిరానికి అనూహ్య స్పందన



యువకుడికి రక్తదాన పత్రం అందజేస్తున్న డాక్టర్ సుగుణాకర్‌రాజు



సీపీఆర్ విధానంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్లు

రఘునాథపల్లి: ఖిలాషాపూర్‌లో జ్యోతిరావుపూలే జయంతిని పురష్కరించుకొని అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య, రక్తదాన శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. జనగామ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాలను ప్రారంభించారు. దాదాపు 300 మంది పౌరులు శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందారు, నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే రక్తదానం చేసిన యువకులకు రక్తదాన పత్రాలు అందజేసి అభినందించారు. అకస్మాత్తుగా గుండె పోటుకు గురైన వారి ప్రాణాలు కాపాడేందుకు చేపట్టాల్సిన సీపీఆర్ విధానంపై వైద్యులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణాకర్‌రాజు మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ఆయువు పోసేందుకు యువత ప్రాణ రక్షణకు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముప్పిడి శ్రీధర్‌గౌడ్, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ, మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు, డాక్టర్ కల్యాన్ మాచర్ల భిక్షపతి, సిద్ది రాజేందర్, శాగ కైలాసం, జలకర దివాకర్, హరీష్, దూడల యాదగిరి, భీమగోని చంద్రయ్య, మీసాల శేఖర్, కట్ల సదానందం, గుగ్గిళ్ల రవికుమార్, శాగ మహేశ్వర్, మీసాల వీరన్న, మధు, సంజయ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నియామకం



స్టేషన్‌ఘన్‌పూర్: భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడిగా మండలంలోని తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన అంగిడి వెంకటేష్‌ను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు గట్టు కృష్ణ తెలిపారు. ఈ మేరకు వెంకటేష్ డివిజన్ కేంద్రంలో పార్టీ రాష్ట్ర నాయకుడు రడపాక పవన్, మండల అధ్యక్షుడు గట్టు కృష్ణను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మాట్లాడుతూ పార్టీలో తాను చేస్తున్న సేవలను గుర్తించి ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. తాళ్లపెల్లి శ్రీనివాస్, పార్టీ అసెంబ్లీ సోషల్ మీడియా కోకన్వీనర్ గాదె శ్రీకాంత్, ఆరోగ్యం పాల్గొన్నారు.

ఎన్నిక



శంకర్‌రెడ్డి

రఘునాథపల్లి: లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన పండి శంకర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మర్కాల యాదిరెడ్డి, పూర్వ జోన్ చైర్మన్ గండ్ర శ్రీకాంత్, అధ్యక్షుడు కూరెళ్ల ఉపేందర్‌ల సమక్షంలో జరిగిన నూతన క్లబ్ ఎన్నికలో అధ్యక్షుడిగా శంకర్‌రెడ్డితో పాటు కార్యదర్శిగా మినుముల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి కరిమికొండ ప్రదీప్‌కుమార్, ఉపాధ్యక్షులు ఓరుగంటి శంకర్ లింగం, తాటి రవికుమార్, డైరెక్టర్లుగా బచ్చు శ్రీనివాస్, కదారి శ్రీనివాస్, శాంశెట్టి శంకరయ్య, అడ్మినిస్ట్రేటర్‌గా యాదిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ ప్రతినిదులు లక్ష్మణ్, రాజు, అశోక్, చిరంజీవులు పాల్గొన్నారు.

సన్మానం



దేవరుప్పుల: శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో తిరుపతి మహతి ఆడిటోరియం (వరల్డ్ రికార్డ్)లో కొనసాగిన ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో మండల కేంద్రంలోని ఎస్‌వీ ఒకేషనల్ జూనియర్ కళాశాల అధ్యాపకులు, కవి, కళాకారులు అంకాల సోమయ్య, జోగు సుదర్శన్, సుధాకర్, చింత ప్రసాద్ ఘన సన్మానం పొందారు. ఇటీవల శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తి మండ ప్రతాప్,కన్వీనర్ కొల్లి రమావతి, గుత్తా హరి సర్వోత్తమ నాయుడు ప్రత్యేక ఆహ్వానం మేరకు వెళ్లింది విదితమే.

ఆర్థికసాయం



దేవరుప్పుల: మండల కేంద్రంలో మృతి చెందిన అంబాల సమ్మన్న కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, భూక్య మల్లేష్, నడిద చెల్మారెడ్డి, బబ్బూరి బాలరాజు, కృష్ణారెడ్డి, రమేష్, ఎల్లయ్య, యాకస్వామి, లోడంగి రాజు, ఉప్పుల అనిల్, రేగటి సోమన్న, పసుల రాజు, ప్రకాష్, ఎల్లప్ప, శ్రీకాంత్ ఉన్నారు.

సంతాపం



చిల్పూరు: సీపీఐ నాయకుడు భీమనాదం వెంకటేశ్వర్లు పార్టీకి పనిచేస్తూనే గ్రామాల్లో ఆర్ఎంపీగా ఆయన అందించిన వైద్యసేవలు మరువలేమని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్య వేర్వేరుగా అన్నారు. కొండాపూర్ గ్రామానికి చెందిన న్యాయవాది శ్రీనివాస్ తండ్రి వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి, బెలిద వెంకన్న, సీహెచ్ నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, గ్రామ సర్పంచ్‌లు లొడెం రజితరవీందర్, ఏదునూరి రవీందర్, ఉప సర్పంచ్ కౌడ సంపత్‌తోపాటు తదితరులు ఉన్నారు.